The First Telugu Bi-weekly in Andhra Desa The only Telugu Newspaper for H. E. H The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

హైదరాబాదు, (దక్కన్.)

సం॥ చందా రూ ౭-౦-౦
అర్ధ ,, ,, ౩-౧౨-౦
విడి పత్రిక ౦-౧-౪

GOLKONDA PATRIKA

HYDERABAD, (Dn) SATURDAY 5-4-33

... వారము తరువాత ... త్రిప్పికోరినచొ ... పరిమితి లేదు

సంపుటము ౭ } శా. శ. ౧౮౫౫ శ్రీముఖనామ సం॥ చైత్ర శు॥ ౧౩ శనివారము ౮-౪ ౧౯౩౩ ... { సంచిక ౯౧

కలకత్తా కాంగ్రెసు తీర్మానములు

బెంగాలు ప్రభుత్వము వారు కలకత్తా కాంగ్రెసు తీర్మానములను ప్రకటించుటకు అనుమతి నిచ్చినారు కనుక అవి అనేక వార్తా పత్రికలలో ప్రకటింపబడినవి అవి వరుసగా క్రింద నున్నవి

(౧) భారతీయులు సంపూర్ణ స్వారాజ్యమును పొందుటకై ... తృప్తి చెందకూడదను ఆ లాహోరు సమావేశములో ఈ కాంగ్రెసు తీర్మానించియుండెను ఆ తీర్మానమును మరల యిపుడు ఈ కాంగ్రెసు ఉద్ఘాటించుచున్నది

(౨) ప్రజల హక్కులను సంరక్షించుటకును, భారతజాతియొక్క గౌరవమును పునరుద్ధరించుటకును, భారతజాతి పరమార్థముగ నెంచినదానిని సాధించుటకును శాసనోల్లంఘనమే యన్ని విధముల సరియగు ఉపాయమని కాంగ్రెసు తలచుచున్నది

(౩) ౧౯౩౨ జనవరి ౧వ తేదివాడు వర్కింగు కమిటీ చేసిన తీర్మానమును ఈ కాంగ్రెసు మరల చెప్పుచున్నది. గడచిన ౧౫ నెలలలోను జరిగిన దానినంతయు చక్కగా ఆలోచించి, ఈ కాంగ్రెసు ప్రస్తుత మీదేశమున్న అవస్థలో శాసనోల్లంఘనమును వ్యాపింప జేయవలసి యున్నదని అభిప్రాయ పడుచున్నది కాబట్టి సదరు పనిని వర్కింగు కమిటీ ముందు తెలుపబడిన తీర్మానములో సూచించిన పద్ధతులనుసరించి మునుపటికన్న విశేష ఉత్సాహముతో చేయుము చేవలెనని ప్రజలను కోరుచున్నది

(౪) "పరదేశములలో చేయబడిన గుడ్డలను వర్జించుటను బ్రిటిషు వస్తువులను వెలివేయుటనియు ఖద్దరును అభిమానించుటనియు ఈ కాంగ్రెసు ప్రజలలో అన్ని తెగలవారిని కోరుచున్నది"

(౫) "బ్రిటిషు ప్రభుత్వము భారతీయు లందరికిని మిక్కిలి విశ్వాస పాత్రులగు నాయకులను వెలకొలది గారి యనుచరుల జైలుకు చేసి బంధించుచున్నది స్వతంత్రముగ మాటలాడుటయు సభ చేయుటయు అనుమూల్యమగు హక్కులు. ఈ హక్కులను బ్రిటిషు ప్రభుత్వము అణగద్రొక్కుచున్నది అహింసయొక్క స్వాతంత్ర్యమును కఠినముగ నిర్బంధించుచున్నది గాంధి మహాత్ముడు యింగ్లాండునుంచి మరలివచ్చిన సమయమున భారతీయుల దేశభక్తి భావమును అణగద్రొక్కు ద్వేషముతో కావలెనని పై విధముగ కఠిన నిర్బంధములు మొదలుపెట్టి యీ రీతిగ నిర్బంధములను చేయుచున్న

పుడు బ్రిటిషు ప్రభుత్వము నేమి యే రాజ్యాంగ పద్ధతిగాని భారతీయులు విచారించుటకుగాని ఒప్పుకొనుటకుగాని తగ దని ఈ కాంగ్రెసుయొక్క అభిప్రాయము.

"ఈ మధ్య నే ప్రకటింపబడిన 'తెల్లకాగిత' మందు తెలుపబడియున్న పద్ధతి భారత దేశముయొక్క క్షేమమునకు శత్రుభూతము పరాధికారమును ఈ దేశములో శాశ్వతము చేయు తలపుతో అది ఏర్పడినది కాబట్టి ఆ పద్ధతివలన ప్రజలు మోసపోరని ఈ కాంగ్రెసుకు నమ్మకము గలదు.

(౬) "గాంధి మహాత్ముని ... ఉపవాసము జయముతో ముగిసినందుకు ఈ కాంగ్రెసు దేశమును అభినందించుచున్నది; మరియు త్వరలో అంటరాని తనము భూత వృత్తాంతము కాగలదని ఆశించుచున్నది.

(౭) "కాంగ్రెసు అనుకొను స్వరాజ్య మనగా నేమో ప్రజా సామాన్యము గ్రహించునట్లు చేయుటకు కాంగ్రెసుయొక్క అభిప్రాయమును వారికి సులువుగా తెలియునట్లు చెప్పవలయునని ఈ కాంగ్రెసు తలచుచున్నది. ఈ ఉద్దేశ్యముతో ఈ కాంగ్రెసు కరాచీ సమావేశములో గావింపబడిన ... వ తీర్మానమును మరల ఉద్ధరించుచున్నది."

సఖ్య యత్నోద్ధరణము

మాలవ్యాగారి పని

"కాంగ్రెసు సమావేశము ముగిసినదిగదా యిప్పుడు మీరేమి చేయదలచి యున్నారు" అని మదనమోహన మాలవ్యా పండితునె ... యడుగగా వారు "పోయిన జనవరిలో సఖ్య యత్నము ఏ మెట్టులో వదలబడెనో ఆ మెట్టునుండి మరల ఆ యత్నము ... విషయము నా దృష్టిలో నున్నది" అని చెప్పిరి.

"హిందువులు ముసల్మానులు మొదలగువారి నందరి ఒక్క జాతిగా ... ఆ సమస్యను చిక్కు విడదీయుటకై ... ప్రయత్నింపవలెనని నేను మా నను. ఒక వారములో మౌలానా షౌకతాలీగారు వచ్చెదరు, వారికై చూచుచున్నాను. ... సంతోషముతో నాకు సాయము చేయుదురని ... పంజాబు ... పలుమారులు ... ఈ సమస్యను పరిష్కరించుటకు ఈ మధ్య చేసిన యత్నమును ... వృద్ధి చేయుచున్నది. అది సాధింపబడినచో, ... మాత్రమే ఈ సమస్యకు ప్రతిబంధకమగునని నేను అనుకొనజాలను." అని మాలవ్యాగారు అనిరి.

కాంగ్రెసు నాయకుల సభ

అనీగారి ఉపన్యాసము

భారతీయుల కాంగ్రెసుకు ప్రస్తుతము అధ్యక్షురాలగు యం. ఎస్. అనీ బెసెంటు శ్రీమతి ... మాతము ... పంగ్రేసము చెప్పినారు.

"మిన్నపూరు ... కాంగ్రెసుయొక్క కలకత్తా సమావేశమునకు ... నా కృతజ్ఞత్వము ... నా కొండటి కృతజ్ఞతను నేను దెలుపుచున్నాను.

... మరియు కాంగ్రెసు ఏమి చేయవలెను అనెడు విషయమును పరిష్కరించుటకు ... ఒక వ్యక్తులలో ... కాంగ్రెసు నాయకుల స ... స్వరలో నేను ... సమావేశ ...

సమాచార వ్యాపారము

"వార్తలను తెలియజేయని అలయము" అను శీర్షిక క్రింద కలకత్తా సంపాదకీయములో యిట్లు తెలుపుచున్నది

"ప్రభుత్వమునందలి విద్యాశాఖ యొక్క డైరెక్టరుగారు తన శాఖయొక్క ఖర్చును తగ్గించు పూనికతో ఒ క వ్యాసమును వార్తాలయము యొక్క డైరెక్టరుగారు ప్రకటించి ఉన్నత్యమైనవారలలో అంత్యమని చాటినారు. ఇట్లు నిజము కాదనుట మాకును సుఖమే. అయినను మా సుఖము కొంచెము కలుషితమైనది. వార్తాలయము పంపిన ప్రకటనము తెలుపుచున్నదిగదా, "వాస్తవమిది విద్యాశాఖ యందలి కొందరు అధికారుల సూచన ననుసరించి ప్రస్తుతము వారికీ తములలో [illegible] లను తీసివేయు విషయమును చర్చించుటకై ఒక కమిటీ ఏర్పడెను" వార్తాలయము ఈ "వాస్తవమును" స్థానిక పత్రికలకు అసత్యవార్త తెలియుటకు ముందే ప్రకటించి యున్నచో [illegible] ప్రభుత్వము [illegible] సూచించినటువంటి ప్రకటనను పంప నవసరము లేకుండెడిది. అసత్యములు వ్యాపించిన తరువాత, వార్తాలయము నను లభించిన "వాస్తవము" సరియైన కాలములోనే దానికి లభించుటకు వీలులేకపోలేదు.

ఇదే తీరుగా చూచినచో ముందుగా పంపిన వార్తలను దిద్దినట్లు, మొదటనే వార్తలను సంపుట వార్తాలయమునకు సాధ్యమగుటకు కనబడుటలేదు. మరి ఈ రెండింటికిని ఇట్టి భేదములకు ప్రభుత్వముయొక్క వివిధ శాఖలనుండి, అనేక స్థలములనుండి, విషయములను సంబంధించిన యట్టి వార్తలను గ్రోలిపెట్టి వాటిని పత్రికలలో ప్రచురించుటకై పంపుట వేరు; చేతులు కట్టుకొని కూర్చుండి పత్రికలలో అసత్య విషయములు కనుపించునంతవరకు వేచియుండి, అవి కనబడినప్పుడు మహాధీకరమగు ఉత్సాహముతో వాటి ఖండనకు పూనుట వేరు. ప్రజల విశ్వాసమును చూరగొనుట వేరు. వార్తాలయమును నడుపుటకు యిదియే గనుక ముఖ్యకారణమైనచో, దానిని వార్తల నవరించు అలయమనిన సరిగా నుండగలదు.

ఇప్పటి పరిస్థితులలో ప్రభుత్వముయొక్క కార్యములను గాని, కార్యములు చేయకుండుటను గాని గూర్చిన వార్తలను తెలుసుకొనగలవానిని సంపాదించుటకు చార్మినార్ కట్ అనబడునది ఒకటే శరణమైనది. ఇది నిజముగ దురదృష్టము. దీనికి పత్రికలు బాధ్యులు కావు. ఒకవార్తను ప్రకటించి దాని న్యాయ్యమన్న సమర్థించుటకు వార్త నిజమైనదిగ నుండవలెను. అసత్యభావములను వార్తలని పోలనము చేయుటచే పత్రికలు అపహాస్యపాత్రము లగును. అయినను హైదరాబాదు పరిస్థితుల చిత్రమును జూడగా, అంతయు నిజముకాదు అని తెలిసినదైనను అనుమానము గలయట్టిగాని విషయమును సంపాదకుడు ప్రకటించుటకంటె నిజమును తెలిసికొనుటకు మరియొక మార్గము గోచరింపకున్నది.

ఇది డొంక త్రోవ. ఇది రుచింపకున్నను, రుచింపకపోయినను, వార్తాపత్రికల వద్ద యిది తప్ప మరి యేమియు లేకుండెను. అయినను దీయనదేమి? అధికారులు పత్రికలకు వార్తలను సంపాదించు పనిని అసాధ్యము చేయుచున్నారు.

సంపాదించుటకు వార్తలను సంపాదించుటకు రెండు మార్గములే కలవు. ఒక వార్తాలయమును తెలిసినవారికిగాని తెలిసిన అధికారులకుగాని దానిని పత్రిక కందజేయుట లేదా, పత్రికయే దానిని యాచించుట. రెండవ పద్ధతియందలి ఎరుకగలవానిగా అనుభవశాలియగు వార్తాపత్రికకు వార్తాపత్రికల చదువువారికి ఏది రుచింపునో అను విషయమును సామాన్యమైనవానికంటె ఎక్కువగా తెలియును. హైదరాబాదులో మొదటిపద్ధతి ఆచారమైనది. ఇట్లు [illegible] దానికి ఆలోచనలేక లోపించినది. దానికి తోడై పత్రిక అడిగినప్పుడు అది వార్తలను పంపును. పత్రిక అడిగినప్పుడు అది వార్తలను పంపును, ఫలితముగా, అనేక సందర్భములలో అక్కడి వార్తాపత్రికలు ఆశ్చర్యకరముగ నడుచుచున్నది

వార్తాలయము సత్యమైనవార్తలను సంపాదించునని తెలిసి మేము నమ్మి వర్తమాన పత్రికలతో నుండగలదని మేము గంపెడాశతో నుంటిమి. ఈ ఆశ అంతయు భగ్నమైనది. ఏదో గౌరవార్థము పంపించునటువంటి కాలమానివేదికలు, ప్రైవేటుకొలతల వ్యాసములను గురించి పెద్దవ్యాసములు, బ్రిటిషు యిండియాలోని పత్రికలలో కప్పించు అంశములవిషయమున దీర్ఘమైన సవరణలు (అవియైన సవరింపతగినవే) మొదలగువార్తలు తప్పితే ప్రకటింపదగిన అంశము నొకదానినిగూడ వార్తాలయము పంపుట అరుదయ్యెను.

అంతటితో సరిపోలేదు. ఈ వార్తాలయము గతవెలల నుండి ఏమియు అడిగేవారులేక వార్తలను పంపించుటలో సర్వ స్వతంత్రమగుచున్నది. అదియేమో గొప్పగా తలచుచు అంతయు నర్తుసర్దుచేయు పద్ధతిని అవలంబించుచున్నది. ఇది యిప్పుడు మితిమీరిపోయినందువల్ల వార్తాలయము తాను వార్తలను పంపకపోవుట యటుండి యింతవరకు పత్రికలు వార్తలను సంపాదించుకొనుచుండిన కొద్దిపద్ధతులను కూడ అటంకపరచుటకు యత్నించుచున్నది. (ఆ ప్రయత్నములలో అది చాలవరకు గెలుచుచున్నది) కొన్నాళ్లు ప్రభుత్వమువారే అది చేసు అనుగ్రహించి పంపుటకు ఒప్పుకొన్న వార్తలే ప్రకటింపబడునవి యగునుగాని అంతకుమించి కొంచెమైనను ప్రకటింప బడనేయకూడదు అని చెప్పుచున్నది. ఈ కొద్దియు స్వతంత్రము కొంత వెలుగునకు వచ్చినప్పటినుండి దానిని నిలిపివేయుటకు ప్రయత్నములు జరిగెను. ఈ క్రొత్త సంస్థ ఆవిర్భవించిన తరువాత ప్రభుత్వమునకు చేర్పబడిన ఈ క్రొత్త సంస్థ ఆ హోదాచే న్యాయమగు చట్టముల క్రింద అధికారులచర్యలను గూర్చి ప్రపంచమున కేమియు తెలియనీకూడదని ఆయా శాఖలకు, అనగా పత్రికలకు, వాటిని చదువువారికి అధికారులు యిచ్చినట్టి అంగుళవ్ల అపాయము లేనట్టి, అయినను ప్రకటింపతగనట్టి వార్తలతో ఉగ్గుతో పసిపిల్లలకలె తృప్తి పొందియుండవలసియున్నది.

వార్తాలయముయొక్క ధర్మములను యిప్పుడైనను ఖండింపవలసియున్నది. ఇండియాఅంతటను అభివృద్ధి చెందుచున్నప్పుడు హైదరాబాదుమాత్రము క్రిస్టోపర్కీటవలె తనలో తాను అని అనుకొనజాలదు. అధికులక్షము వార్తాపత్రికా నిగ్రహము కృతి కేవలము రవంత స్వాతంత్ర్యము నడవలయును. ఈ

తంత్రము మొదట వార్తలను సంపాదించుటకు అనుకూలములను కల్పించుటతో [illegible] కావలెను. ఇచటి పత్రికలయొక్కయు బ్రిటిషు యిండియాలోని పత్రికలయొక్కయు స్థితులను పోల్చిచూడుడు. అచ్చటి వార్తా వార్తాపత్రికలలోని వార్తాభాగమును గూర్చి మేము చెప్పుచున్నాము — [illegible]. నాగరికత్వమునకు [illegible] గల దేశములలో ఒకటియైనచోట ప్రజాభిప్రాయము మేల్కొలుపుటయు, పత్రికలకు గౌరవమున్నను అసలు న్యాయముగా యివ్వదగిన వార్తను పత్రికకు యిచ్చుటకు ప్రభుత్వము [illegible] సంతోషించుచుండును. పత్రికలసహకారముకై వారు [illegible] నుందురు. ఏలయనగా అవి లేకపోయినచో వారు [illegible] తెలియజేయవలసిన విషయములను వారు తెలుపలేరు.

ఈ హైదరాబాదులో [illegible] అనుమానములను ఆక్షేపించి [illegible] లేక పోయినచో [illegible] చేయుటకు [illegible] ముగా విమర్శించుకొనుచుండు [illegible] పత్రికలకు అందనీయకుండ [illegible] పత్రికలు అధికారులవలన ఏదో [illegible] దగిన వార్తలను ప్రకటించు [illegible] వచ్చునను తలంపుతో [illegible] న్నది. లేనిచో [illegible] కలిగించుటకు [illegible] విషయములు కొన్నిగలవని [illegible] ఎత్తిగియేయున్నారు. మేము [illegible] విషయములు చాలాకొద్ది. వార్తల [illegible] సందర్భములలో, వాటి ప్రకటన [illegible] గింపుటకు పాఠకులు లాభమునే కలిగించును.

అసలు విషయములో [illegible] అంగుళం మరియొక [illegible] చేసినచో [illegible] చాల ముఖ్యమని మా [illegible] డెను ఆ వార్తాలయము [illegible] కలసే ఆదరించుచున్నది. [illegible] పరిషత్తు యొక్క [illegible] యొక్క విషయమును మేము [illegible]

నకు కొన్ని గంటలకుముందు పట్టప్రధానకొలువు ఉపన్యాసము నియుబోవు సర్ అక్బర్ హైదర్ నవాబ్ జంగ్ బహద్దర్ గారిని ఉపన్యాసము యొక్క ఒక ప్రతిని ప్రార్థించితిమి. అట్టి పత్రికలన్నింటికి యిచ్చుటకుగాను ప్రతులను వార్తాలయమునకు పంపినాము అని వారు చెప్పిరి. అధను పత్రము పట్టప్రధానము జరుగగల మార్చి ౧౭ వ తేదివారికను ఆనాడే ప్రకటనకు వీలగునంత ముందుగ మాకా ఉపన్యాసము లభించినను మే మాశపడితిమి. మాకా ప్రతి మధ్యాహ్నము గం॥ నంబరైన తరువాత లభించినది అందువల్ల దానిని ప్రకటించుటకై ఆరోజు ప్రొద్దునమే కూర్చిపెట్టిన దానిని నిలుపవలసి వచ్చెను. వార్తాలయము ఆ ఉపన్యాసప్రతిని కొంచెము ముందుగ పంపియుండినచో ఈ కష్టము తప్పియుండెడిది. అది అట్లు చేయలేదు. ఉపన్యాసము అంతకుముందు సిద్ధము కాలేదు అనుమాట కూడ చెప్పుటకు వీలులేదు. ఎందువల్ల నన్నగా, పదవ తేదినాటి బ్రిటిషు యిండియా పత్రికలలో ఆ ఉపన్యాసము ప్రకటింపబడి యుండెను ఆ పత్రికలలో రెండు మూడు దాని పూర్తిగా ప్రకటించినవి వార్తాలయము డైరెక్టరు గారు అతిశ్రద్ధను సంస్థానమునకు తెలుపలనుండు పత్రికలు సరిగా ప్రకటింపవలెనను శ్రద్ధ గల్గియున్న పుడు. మొదట ఆదరింపదగిన యిట్టి పత్రికలకు—కావలెనని మోసేక పొరపాటు నో మేము చెప్పజాలము—నుఱచిపోవుట యింతతప్పు కాదా? పోని ,,హైదరాబాదులో విశ్వవిద్యాలయము ప్పుటను గూర్చి మార్చి ౩౦ వ తేదినాటి హైదరాబాదు ఆఫ్ యిండియా పత్రికలోని వార్తను చూడుడు. మా ఆఫీసులోని ఒక విలేఖరి హైదరాబాదు మునిసిపలు కౌన్సిలుయొక్క ఒక అధికారిని అడుగగా ఆ అధికారి ఆ విషయమంతయు [illegible] వ్రాయబడుటకై వార్తాలయమునకు పంపబడినదని చెప్పెను. ఇది నిజమైనచో వార్తాలయము ఈ విషయమున ప్రకటనను యింకను చేయుగలసి యున్నది. బ్రిటిషు యిండియా పత్రికలలో అది ప్రచురింపబడిన తర్వాత, యిప్పుడు అవార్తను ఎంత వింతగలదానినిగా ప్రజలు తలచెదరో ఊహింపవచ్చును. బ్రిటిషు యిండియా పత్రికలకు ప్రథమముగానే కోరకున్నట్టినార్తలు వార్తాలయము యొక్క మాటపై మాకు ఏల నిరాకరింపబడుచున్నవి? ఈ విధమున ద్వేషము కల్గించు భేదమును ఎందుకు పాటింపవలెను? వార్తాలయము యొక్క డైరెక్టరవను దీనిని న్యాయమని సమర్థింపగలరా!

వివిధములైన ఆఫీసులు బహు కాలమునుండి అనుసరించుచున్న పద్ధతులతో సౌకర్యము కల్పించుకొనుచు వార్తాలయము ఏ పత్రికను గాని ఏ విషయమును గాని తెలియనియ్య కూడదని సలహాను వారికి చెప్పుచున్నదని మేము యిప్పుడు కొంత్రో త్త సంగతిని వినుచున్నాము. వార్తలను యిచ్చుటకా, లేక దాచుటకా వార్తాలయమును స్థాపించినది? దాచుటకే యైనచో దానివలన ప్రజలకుగాని పత్రికలకుగాని ప్రయోజనమేమి. వార్తాలయమును గూర్చి ఎంత అనుకూలముగ చెప్పదలచినను వార్తా పత్రికల వృత్తిలో దానికి అనుభవము లేదను మాట చెప్పవలసి యున్నది. ఇంతకంటె గొప్ప అభిప్రాయమును చెప్పజాలము. ఈ వార్తాలయ స్థాపనకు ముందు ప్రభుత్వాధికారులు పత్రికల విషయమున ఎంతో ఆదర భావముతోను గౌరవముతోను మెలగుచుండిరి. ఈ మంచి తనమును వార్తాలయమువచ్చి చెడించినది. హైదరాబాదులో ప్రాచీన్నతమగు పత్రికకు సంబంధించినంతమట్టుకు మాత్రము దాని విషయమున అన్యాయమును అసమర్థతను ప్రవర్తనను అవలంబించుట సాగియున్నట్లు అది తెలచినది

ఈ సందర్భమున వివిధ అధికారులు వార్తలను పత్రికలకు నేరుగానో లేక వార్తాలయము ద్వారాగానో లభించునట్లు ప్రయత్నించి యిదివరకుండిన మంచి ఆచారమును పునరుద్ధరించెదరని నమ్ముచున్నాము. ప్రజలకును, అధికారులకును మా సేవ యెంతవరకు వీలయినంతవరకు మాకు కావలసిన దేశీయులకు అర్థికులకు సంబంధించిన వార్తలను పత్రికలకు పంపు బాధ్యత వంతయు పూర్తిగా వార్తాలయమే భరించవలెను అట్లు చేయనిచో లేక చేయుటకు చేతకాదా అది అధమముగా దూరముగా నుండుటయైన మంచిది పత్రికలు తమ విధులను సక్రమముగా నెరవేర్పుటకు గలవు. వార్తాలయముయొక్క పద్ధతి ప్రజలకు సహాయకారిగాను ప్రభుత్వమునకు సహాయకారిగాను అది తాను న్యాయముగా నెరవేర్పవలసిన విధులను తనకుండు మార్గముల యిప్పటికైనను గ్రహింపవలెను అట్లు ను గూర్చి మించిపోయినదనియే చెప్పవలసి యున్నది

క్రొత్తపాలనలో ముసల్మాను ప్రభుత్వము

బెంగాలు హిందువుల మొర

బి. సి. చాటర్జీగారు, బెంగాలు శాసనసభ్యులు, పాలొంగారిని, బట్లరు, లోధియను, జట్లండు గార్లను కామన్సుసభలో పెక్కుమంది అన్నిపక్షముల సభ్యులను దర్శించి, సూచింపబడిన నూతన రాజ్యాంగ విధానమునందు బెంగాలు హిందువులు శాశ్వతముగ మహమ్మదీయుల అధికారము క్రింద నుంచబడిరనియు, ఇది ఆమోదనీయముగ నుండగ చాల విషాదములకు కారణమగుననియు చెప్పిరి. జాయింటు సెలక్టుకమిటీయందు బెంగాలు హిందువుల యిబ్బందుల గూర్చి విచారించుటకు అవకాశము గలదని ఛాటర్జీగారు దెలిపిరి.

హైదరాబాదు నంబు సేవాదళము

[illegible]

బాలికల ఉన్నత పాఠశాల

[illegible]

దివ్యమైన

[illegible]

ఖాదీ వస్త్రాలయము

[illegible]

బజారు.

స్థానిక వార్తలు

రాయిపడి చచ్చుట

[illegible]

వి. వి. గిరిగారి రాక

[illegible]

[illegible]

[illegible]

మహారాజా బహద్దరు గారి రాక

[illegible]

ప్రభువుగారి రాక

[illegible]

రెసిడెంటుగారి రాక

[illegible]

మహావీర జయంతి

[illegible]

మితపాన ప్రచారము

[illegible]

హరిజనోద్ధరణము

[illegible]

సాంఘికాభివృద్ధి

ఒక ఉపన్యాసము

[illegible]

ప్రకటన

మా పత్రికకు క్రింద దెలిపిన స్థలములలో విలేఖకులు కావలెను.—

మహబూబునగరు	గద్వాల
వరంగల్లు	అసురచింత
కరీంనగరము	వనపర్తి
మెదక	కొల్లాపురము

వివరములకు వ్రాసి కనుగొనుడు.

సంపాదకుడు

గోలకొండ పత్రిక
(శ్రీముఖనామ సం|| చైత్ర శు|| ౧౩)
శనివారము

బెంగాలు ప్రభుత్వము మన ప్రభుత్వము

కాంగ్రెసు అనిన బ్రిటిషువారి ప్రభుత్వమునకు [illegible]. కాంగ్రెసు ప్రచారము వలన ఇండియాలో [illegible] తెలిసిన విషయమే. [illegible] కాంగ్రెసుయొక్క [illegible] కలకత్తాలో జరు[illegible] చేయుడెను. ఆ సమావేశమును జరుగనీయకుండ చేయువలయునని బెంగాలు ప్రభుత్వమువారు యత్నించిరి. కలకత్తాలోని [illegible] ప్రకటలను [illegible] సమయ మేర్ప డినదని బెంగాలు గవర్నరుగారు తలచుచున్నా [illegible] బెంగాలు పబ్లికు సెక్యూరిటీ చట్టముయొక్క కొన్ని శెక్షనులు కలకత్తాలో [illegible] బడెను. కాంగ్రెసు సమావేశములో ఎవరైనను [illegible] యున్నచో [illegible] నరించి [illegible] కాంగ్రెసు సమావేశమును జరుపగా పోలీసులు [illegible] లాటీదెబ్బలు వేసి వారిని నిర్బంధించిరి. [illegible] కాంగ్రెసు సమావేశము జరుగవలసిన [illegible] పడు[illegible].

ఈ విధముగ కాంగ్రెసు సమావేశమును [illegible] బెంగాలు ప్రభుత్వమువారు ఆ కాంగ్రెసుయొక్క తీర్మానములను పత్రికలలో ప్రకటించుటకు [illegible] గమనింప [illegible]. ఆ తీర్మానములలో ముఖ్యమైనది శాసన [illegible] ఘనమనిన ప్రభుత్వమువారికి విరుద్ధమైనది కదా! మరియొక తీర్మానము బ్రిటిషు దేశపు సరకులను భారతీయులు వెలివేయవలసిన దని బోధించుచున్నది. ఇది మాత్రము బెంగాలు ప్రభుత్వము సహింపగలదా? అయినను అందరికి తెలియునట్లు ఆ తీర్మానములను పత్రికలలో ప్రకటించుటకు బెంగాలు ప్రభుత్వము ఒప్పుకొనెను.

మనరాష్ట్రమందు గష్తీనిషాన్ ౫౩ బెంగాలు పబ్లికు సెక్యూరిటీ చట్టమువలె ఒక అసాధారణమైన శాసనము. ఇటువంటి శాసనములను అమలు పరచునప్పుడు స్థలనియమము కాలనియమము పాటింపబడును. ఏదైనను గొప్ప ఉపద్రవము సంభవించునట్లుండిన సమయమందు ఆ ఉపద్రవమును [illegible] చోట్లయందే అటువంటి శాసనము అమలు [illegible]. కలకత్తా కాంగ్రెసు సమావేశ విషయమున బెంగాలు పబ్లికు సెక్యూరిటీ చట్టమిట్లే ఉపయోగింప బడినది. మన గష్తీనిషాన్ ౫౩ మాత్రము దేశకాలపరిచ్ఛిత్తి లేకయున్నది.

బెంగాలు ప్రభుత్వము తనకు విరుద్ధమైనను ప్రజల హృదయాందోళనను [illegible] తృప్తి [illegible] దింపగోరి కలకత్తా కాంగ్రెసు తీర్మానములను ప్రకటింప నిచ్చినది. మన రాష్ట్రములో శాసన సభలో జరుగు చర్చలను కార్యక్రమములను ఎప్పటికప్పుడు ప్రజలు తెలియునట్లు చేయుటకై పత్రికలలో ప్రకటించుటకు వీలునివ్వ పత్రికా ప్రతినిధులకు శాసనసభా వేశములకు రాసీయవలసినదిగ పత్రికలు కోరియుండెను. కాని ఆ కోరిక అనుగ్రహింప బడలేదు. శాసనసభయొక్క సమావేశము రహస్యము కారాదా? అందు ప్రజల క్షేమమునకు [illegible] శాసనములేకదా చర్చింపబడునది? ప్రజలు తమకై చేయు ఏర్పాటులను గూర్చి ఎప్పటికప్పుడు తెలిసికొనుటకు హక్కు గలిగియున్నారు. ప్రజలు తమకు [illegible] కాని [illegible] ప్రతిఘటించుటకు హక్కు ప్రసాదింపబడకపోయినను వారియక్కట్లు ఎటులమారబోవుచున్నదో తెలిసికొని దాని [illegible] సిద్ధము[illegible] వారికి హక్కుండ కూడదా?

ప్రజలకొరకు ప్రభుత్వముగాని ప్రభుత్వము కొరకు ప్రజ[illegible] చెప్పు[illegible] కాబట్టి ప్రభుత్వము ప్రజాభిప్రాయమును [illegible] లో అవగతము చేసికొను మెలకువ వలసియున్నవి. శాశ్వతముగ ప్రజాభిప్రాయమును [illegible] చుట యుక్తియుక్తముకాదు. [illegible] రాష్ట్రములో ప్రజాభిప్రాయమును ప్రభుత్వమువారు గ్రహించుటకు వసతులులేవు. అట్టి వసతులను కల్పింపవలసియున్నదని ఆస్థిక సుంత్రియగు సర. అక్బర్ హైదరిగారు ఉస్మానియా విశ్వవిద్యాలయమున్నట్టి ప్రధాన మహోత్సవములో చెప్పియుండిరి. ఆ వసతులలో ప్రతినాగరికి ప్రభుత్వమును అంగీకరించియున్న వానిలో సభావాక్స్వాతంత్ర్యమున్ను, ప్రజాప్రతినిధులున్న [illegible] పత్రికాస్వాతంత్ర్యమున్ను [illegible] సంస్థలును చేరియున్నవి. గస్తీ [illegible] యందు గష్తీనిషాన్ ౫౩ ను రద్దు [illegible] కొని తక్కిన అభివృద్ధుల అవకాశములు [illegible] పడ జాలవు.

శ్రీ రామనవమి

బి. ఎన్. కిష్టరావు

సీ. శ్రీరామ నామంబు చిత్త ప్రమోదంబు
వేదంబు స్మృతి శాస్త్ర చోదితంబు
రఘురామ నామంబు రమణీయ పుంజ. బు
రంజితం బమరారి భంజితంబు
రఘుపతి నామంబు రాజిత మంత్రంబు
తారకం బఘపంక దూరకంబు
రాఘవ నామంబు రమ్యసువర్ణంబు
ప్రేక్షితం బవ్యయ మోక్షదంబు

గీ. జానకీపతి నామంబు జాగ్రతాది
గతుల లక్ష్యంబు కుచ్ఛితమతి హరంబు
శ్రుతిహితం బిల సుమనస సేవితంబు
సుఖచిరంబు వరంబురు సుగతిదంబు.

సీ. తాటక సంహారు తాపసవరదాయు
మునిపత్ని మందారు వినుతధీరు
హరకార్ముకాఖండు వరపుష్పకోదండ
సీతాబ్జభానుండు చిన్మయుండు
గర్వభార్గవభేదు ధర్మపాలకా మోదు
పర్ణశాలావాసు పవనమోదు
వల్కలాంబరవాసు [illegible] మవాసు
కుబ్జమానసతోషు సజ్జహాసు

గీ. వాలి విధ్వంసు సుగ్రీవపద్మహంసు
[illegible] శోకహారు పవనమానసగురువు
రావణాంతకు వైభీషణావనంతు
[illegible] మాంబుజ కర్ణిక సుస్థ దలతు.

ఆర్బిట్రేషను కోర్టు

ప్రత్యే నరకుల ఛార్జీల గూర్చి నిర్ణయించుటకు యేర్పడినది

[illegible] పోవు సరకులకై విధింపు [illegible] ఛార్జీలను బ్రిటీషు యిండియా గుండాను ఇండియా సంస్థానముల గుండాను [illegible] లో పోవు సరకులపై విధింపబడు అసమ ఛార్జీలను గురించి సమస్యలను పరిష్కరించుటకై యిండియా ప్రభుత్వమువారు నియమించిన ఆర్బిట్రేషను కోర్టు [illegible] ఏప్రిలు ౧౦ వ తేదీ నుండి సమావేశమగును.

[illegible] కలకత్తా హైకోర్టు జడ్జిగానుండి రిటైరైన [illegible] మిస్టర్ ఆర్. [illegible] ఆ ఆర్బిట్రేషను కోర్టుకు అధ్యక్షులుగ నుందురు

పల్లెటూరి ప్రజల నివేదనము

భువనగిరి

(స్వకీయ విలేఖరి)

దేవునిగుట్ట

ఈ భువనగిరి గ్రామమునకు తూర్పు వైపు ఒక మైలు దూరమున దేవునిగుట్ట కొండగుట్టయను ప్రకృతి సౌందర్యము నొప్పుచున్న రెండు ఎత్తైన పర్వతములు ఒకటితో నొకటి కలసియున్నవి. ఆరెండు పర్వతములకు మధ్య విశాల ప్రదేశమున నొక పెద్దకొలను గలదు. చుట్టునుగల ఫల పుష్ప వృక్షములు లతలు తీగలు నల్లబడిన పొదరిండ్ల చేతను కొలనెంతో రమణీయమై చూపరుల మనోహరించుచుండును. దేవుని గుట్టపై రఘునాయకస్వామి ఆలయమును శివాలయమును గలవు. ఈరెండు ఆలయములను మిక్కిలి పురాతనములైనవి. పూర్వకాలము నందును రఘునాయకుల ఉత్సవము జరుగుచు వచ్చెను కాని ఏకారణము చేతనో ఆగిపోయెను. ఇప్పుడు ఏ గుడికిని పూజ జరుగుటలేదు.

మునీశ్వరుని తపము

కొన్ని మాసములనుండి ఒక మునీశ్వరుడు రఘునాయక స్వామి ఆలయమున తప మాచరించుచున్నారు. ఎవరితోను మాటలాడక మౌనముతో నుందురు. అవసరము గా తమ యభిప్రాయములు తెలుపవలసినపుడు కాగితముపై వ్రాసి తెల్పుచుందురు. [illegible] వారి తపస్సుకు కారణము తెలిసికొనినపుడు వారు కేవలము ఆత్మసాక్షాత్కారమునకై నిర్వికల్ప సమాధి ప్రయత్నము నందుంటిమని తెల్పిరి. వారు శ్రీ రామకృష్ణ పరమహంసవారిని గూడ దర్శించియుండిరట. [illegible] వయస్సు (౫౦) [illegible] వారికి ఇంగ్లీషు భాషయందు గూడ మంచి పరిచయము గలదని తెలియుచున్నది. బ్రాహ్మణులు మంచి వైరాగ్య పురుషులు. వారి తపము వలన ప్రదేశము పునీతమై దేవాలయములకు ప్రతిష్టగలిగి పూర్వ వైభవము మరల చూడగలమని ప్రజలు ఊహించుచున్నారు.

సవర్ణ హరిజన సంయోగము

సహపంక్తి ప్రసాద స్వీకారము

౧౯౩౩ మార్చి ౨౭ వ తేది సోమవారము ఉదయము [illegible] గంటలకు [illegible] మిర్యాలగూడెం ముక్కాముల అను గ్రామమున శ్రీ ఆంజనేయస్వామి ఉత్సవము నవీన పద్ధతుల ననుసరించి జరిగినది. మృదంగవాయిద్య నాదములు చెలరేగ [illegible] దేవాలయమునకు వచ్చి పూజ [illegible] హరిజనులతో సహపంక్తిగా ప్రసాదము స్వీకరించిరి. [illegible] ఆనందించుచున్నారు [illegible] జాతియు [illegible] బ్రాహ్మణ [illegible] మా రెడ్డి [illegible] కృష్ణయ్యగారు [illegible] ఆ [illegible] పోయినప్పటికి [illegible] శ్రీకరము [illegible] జరిగెను.

బంధువు సుఖమునకై బిడ్డను బలియిచ్చుట

కమలాబాయి అరెస్టు

వరంగల్లు జిల్లాలో చేరిన యెల్లండు అను ఊరినుంచి ఒక వార్త యిట్లు తెల్పుచున్నది. కమలాబాయి అను ఆమె చాల కష్టపడుచున్న తన బంధువును ఒకనిని కష్టమునుండి తప్పించుటకై ఎవరో మాంత్రికుని మాటను నమ్మి తన బిడ్డను బలియిచ్చెనని యనుమానించి పోలీసులు ఆమెను అరెస్టుచేసిరి. స్పెషలు మేజిస్ట్రేటుకడ్డ మొదట కేసు పెట్టబడెను. ఆ యవి కేసును సెషన్సు జడ్జికడకు మార్చెను. సెషన్సు జడ్జిగారు ఆమెను నిర్దోషియని తీర్పు చెప్పెను. అయితే యిప్పుడు ప్రభుత్వము వారు ఆ తీర్పుపై హైకోర్టుకు అప్పీలు చేయుచున్నారని తెలియుచున్నది. (డీ యస్)

విశ్వాస ఘాతకుని పని

కలెక్టరు ఆఫీసులో రూ ౧౦౦౦ ల నష్టము

మహబూబునగరు చేరిన కలెక్టరు గారి ఆఫీసునుండి రూ ౧౦౦౦ లు కొని పోబడినవనియు ఈ ద్రోహమునకు కారణుడని యనుమానముగల ముంతాజ్ అలి అను గుమాస్తా పరుగెత్తి పోయెనని ఒకచోటనుండి యొకవార్త తెలుపుచున్నది. వివరములు తెలియుటలేదు. (డీ యస్)

పని హవాలా చేయుటలో మొండి

తీసివేయబడిన ప్రధానోపాధ్యాయుడు

[illegible] బడియొక్క ప్రధానోపాధ్యాయుడు తరుచుగా [illegible] తప్పించుకొనుచుండుటవల్ల తీసివేయబడెను. ఆయన స్థానమున పై యధికారులు రామచంద్రరావుగారి నియమించి [illegible] పని హవాలా చేయించుమన్న నలసిన [illegible] పై యధికారుల హుకుమును చూచినను క్రొత్త ప్రధానోపాధ్యాయుడు ఒప్పుకొనక, పని హవాలా చేయనిరాయెను. అందువల్ల సంఘర్షణ కలిగెను. తీసివేయబడిన ప్రధానోపాధ్యాయుడు క్రొత్త ఆయన చేతిలోనున్న పత్రములను చించివేసెను. ఈ విషయము పోలీసు వరకు [illegible] తర్వాత [illegible] అయనచే క్రొత్త ఆయనకు పని హవాలా చేయించెను.

మ. ఘ. వ. నిజాంగారి సంచారము

మ ఘ వ నిజాం ప్రభువుగారు మార్చి ౨౦ వ తేదినాడు పర్బునీకి చేరిరి. అచ్చట మహారాజా సర్ కిషన్ ప్రసాద్ బహదరుగారు వారిని సన్మానించిరి. రైలు స్టేషను అందముగా అలంకరింపబడెను. సత్కారములు చేయబడెను. ప్రభువుగారు మధ్యాహ్నము రాత్రియు తమ స్పెషలు బండిదగ్గర విందారగించిరి.

మార్చి ౨౧ వ తేదినాడు ప్రభువుగారు జాల్నా చేరి [illegible] వారిని సత్కరించుటకై స్టేషనుకు అనేకులు వచ్చిరి. అటో జాల్నా బండు ప్రారంభోత్సవమును ప్రభువుగారు చేసిరి. అంతట జాల్నా పౌరులు ప్రభువుగారికి తమ ప్రశంసా పత్రము సమర్పించిరి. ప్రభువుగారి పాలనవల్ల తమకు [illegible] భూముల నన్నింటిని వారు [illegible] భాగము భూమిశిస్తును మజరా యిచ్చినందుకు కృతజ్ఞతను తెల్పిరి. ఇంతవరకు నీరు లేకపోవుట వల్ల కలుగుచుండిన కష్టము యిపుడు కట్టబడిన దీనివలన సంతసించిరి. అప్పుడు ప్రభువుగారి చిరాయుస్సు వకున్ను సంపద్వృద్ధికిన్ని భగవంతుని ప్రార్థించిరి.

ఆనాడే ౧౧-౫౫ గంటలకు ప్రభువుగారు ఔరంగాబాదు [illegible] ఉదయమునుండి సన్మాన మహోత్సవములు జరుగుచుండెను. జామాలు మసీదులో ప్రభువుగారు తమ జుమా ప్రార్థన [illegible] మసీదులోపల [illegible] ప్రభువుగారు రాగానే అందరును [illegible] ముతో [illegible] ఆ సాయంత్రము ప్రభువుగారు కోట [illegible] సమాధులను చూచిరి. ఏప్రిలు ౧ వ తేదినాడు ప్రభువుగారు [illegible] లక్షల [illegible] తెచ్చి కట్టించిన రిజర్వాయిరు ప్రారంభోత్సవము జరిపిరి. [illegible] ౫౦౦౦౦ మందికి [illegible] వరకు [illegible] గారు అర్పించిన వినతిపత్రమునకు ప్రభువుగారు "నా ప్రజల సుఖములు నా సుఖములని నేను తలచుచున్నాను. ప్రజలు తమ ప్రభువును జూచి గర్వించినట్లు ప్రభువు గూడ ఆ ప్రజలను జూచి గర్వింపగలడు," అని ఉత్తరమిచ్చిరి. (డీ యస్)

రాజకుమారుని పులివేట

మొయజంజా బహద్దరుగారు వేటకై అసఫా బాదకు పోయియుండి ఏప్రిలు ౨వ తేదివాడు రాజూరా తాలూకాలో చందూరువద్ద ఒక ఆడుపులిని చంపితెచ్చిరి

మహారాజా బహద్దరుగారి

గత శనివారము మహారాజా కిష్న్నప్రసాద బహద్దరుగారు ఔరంగాబాదుకు వెరిరి

ఈడు లేని పెండ్లి
ఇంపుగాని తిండి

మళయాళి వధువుయొక్క భోజనము

(స్వవి)

నల్లగొండ తాలూకా సమీపములో యడవల్లి గ్రామములో గుర్రంపల్లి వెంకటనర్సింహారావు పట్వారీకి ౫౬ సం|| వయస్సు. అయిన పునర్వివాహ ప్రయత్నము చేయుచుండగా కేరళ ప్రాంతములో మళయాళీ దేశము వారు తటస్థించిరి. వెంకటేశ్వర్లు గారు చతుర్దశవర్షకయగు సౌ|| అన్నపూర్ణమ్మను ౧౪ యేండ్ల బాలికను తల్లిదండ్రులు పున్నమ్మయను స్త్రీ ౧౨౦౦ లకు గాను రొఖ్ఖము తీసుకొని యిచ్చివేశ్ సపసకగ్న వారసభ్యుల సహాయముతో యిట్లుట్లు ఒక రోజు పెండ్లిచేసి ముగించెను. తర్వాత మూడు మాసములకే పిల్ల సంస్కారలత [illegible] సకుటుంబముగా రావలసిందని వచ్చిరి. శుభపత్రిక [illegible] వారును పోయిరి. [illegible] తృప్తిగా భుజించిన తరువాత [illegible] చెప్పబడెను. [illegible] ధనాశ [illegible] ముసలివానికి చదువు కన్యకలను కట్టుటను పసిదానికి పసుపుబాలని పెండ్లిచేయుటయు రెండును సమానములే. వధువు ఖేదముతో నుండెను. ఆ రోజు అపుడు [illegible] జరుగక నిలిచిపోయెను

కలకత్తా దగ్గఱ మతకలహము

౧౬ మందికి గాయములు

కలకత్తాలో బక్రీదు మహోత్సవ సందర్భమున ఘోష్పారు మసీదుదగ్గఱ ఆవులను బలియియ్యరాదు అని విరోధించుచు క్రిమినలు ప్రొసీజరుకోడు యొక్క ౧౪౪ వ సెక్షను అమలుపరుపబడుటచేత ముసల్మానులు ఆ సెక్షను తెలిపిన ప్రదేశమునకు వెలుపలనుండు పొదూరు మసీదుదగ్గర బలియిచ్చుటకై కొన్ని ఆవులను ఊరేగింపుతో కొనిపోవుచుండిరి. అపుడు యమున కొందరు పంజాబీసులును ఎదురుపడిరి. వారును కలిసి ఆ ఊరేగింపుగ [illegible] తటము దొమ్మిపోరు జరిగెను. ట్రాముబండ్లు [illegible] ౨ మంది ముసల్మానులును ౨ మంది హిందువులును గాయములను పొందిరి. పోలీసులు గుంపును చెదరగొట్టి కలభా నాపిరి. అయినను మనస్సులలో ఆందోళన బలమై యుండుట వల్ల మధ్యాహ్నాము ౩ గంటలప్పుడు ముసల్మానులు మరిరెండావులను తీసికొనిపోవుచు ఉండగా వారిపై యిటికె ముక్కలు పడవేయబడెను. అంతట నాలుగు పోట్లాట జరిగెను. [illegible] మంది గాయములు తగిలెను. ఇట్లు మొత్తము పదునారు మందికి గాయములు తగిలెను. కారంవరకు అపు పట్టిక పోయినది

ఈ కలభా జరిగినచోట్లకు ౨౪ పరగణాల జిల్లా మేజిస్ట్రేటును సూపరింటెండెంటును పరీక్షించిరి. ఆ చోట్లలో శాంతిని ఉద్ధరించుటకై ఈస్టరన్ ఫ్రంటియర్ రైఫిల్సు రెండు కంపెనీలు ఉంచబడినవి. నగరముయొక్క కొన్ని భాగములలో బక్రీదు పండుగ సుఖముగా జరిగిపోయెను

కాంగ్రేసు అరెస్టులు

పై శీర్షిక క్రింద లిబర్టిపత్రిక యిట్లు వ్రాయుచున్నది

కాంగ్రేసుపట్ల ప్రభుత్వముయొక్క వైఖరి మర్మగర్భముగను అసందర్భముగ నున్నదనుట కేమైన సందేహమున్నదా? ప్రభుత్వమువారు తాము చెప్పినదానికిని చేసినదానికిని పరస్పర విరుద్ధము గాన్పించుచున్నది. కాంగ్రేసు నిషేధింపబడలేదని బెంగాలు శాసనసభలో గా ప్రెంటిసుగారు చెప్పుచున్నారు. అట్లయినచో పోలీసువారును, అధికారులును యింత తొందరగా అరెస్టులు చేయుట యెందులకు? కాంగ్రేసు నిషేధింపబడలేదనుచున, ప్రభుత్వమువారు కాంగ్రేసు సమావేశమును జరుగనిచ్చి, దాని కార్యక్రమమును గనిపెట్టుట భావ్యముగా నుండెడిదికాదా? ప్రభుత్వము నుండి దయను మేము కోరుటలేదు క్షమాపణ నంతకంటె కోరుటలేదు శాసనా క్రమణము క్షమింపబడవలసినదని మేము కోరుటలేదు. ప్రభుత్వము వారు కాంగ్రేసు సమావేశము జరుగనిచ్చి, దాని కార్యక్రమమును పరిశీలించి దానినిగూర్చి తొందరగా చర్యను దిగుటకు బదులుగా కాంగ్రేసుసమావేశాంతము వరకును నిరీక్షింపవచ్చునని మాత్రమే మేము గురుతున్నాము. శాసనా క్రమణమే మైన జరిగి యుండిన చో చట్టము క్రింద చర్య దీసికొనవచ్చును. ఆట్టి చర్యను మేము గ్రహింపగలము. ప్రభుత్వము యొక్క ప్రస్తుత వైఖరి యేవిధముగ జూచినను నిష్ఫలమే యగును. కలకత్తాలో నవ బలమును మార్తాత్తుగా జూపటవలన నేమి లాభము పొందిరి? కాంగ్రేసుయొక్క యుద్దేశము శాసనోల్లంఘనమే కాకున్నను [illegible] నెరవేరుటకు ప్రభుత్వమువారే తోడ్పడిరి. శాసనోల్లంఘన మనగా అరెస్టును కోరుటయే. గనుక అరెస్టులు జరిగినను లేక నిలుకి జరిగినను భేదముండదు. అరెస్టుల కొరకు [illegible] ప్రభుత్వమువారు నిరీక్షింపక పోవుటవలననా [illegible] కు తత్తరపాటు మాత్రమే ప్రత్యక్షమగుచున్నది. [illegible] నిరోధింపకముందే సమావేశముగూర్చి [illegible] సఫలమైనదని ప్రభుత్వమువారు [illegible] ప్రకటించుట [illegible] వారి యభిప్రాయము [illegible] ఏవిధముగా చెప్పిరియగునో మేము గ్రహింపజాలకున్నాము. శాసనోల్లంఘనము నరకట్టెరట [illegible] ప్రభుత్వమువారి యభిప్రాయమైనచో, కాంగ్రేసు నేల నిషేధింపరాదు. అట్టి చర్య రాజకీయజనము చూపక పోయినను, అసందర్భము కాకుండనుండును. ప్రభుత్వముయొక్క ప్రస్తుత మనోవైఖరియందు రాజకీయజనము తావుండజాలదు. కాని ప్రభుత్వమువారు కాంగ్రేసు ఒక్కసారి బహిరంగముగా సమావేశమైనచో శాసనోల్లంఘనము సఫలమైనట్టులని యభిప్రాయపడినచో అట్టి యభిప్రాయమునకు దిగజారియున్న యథార్థమును గ్రహించుటకు ప్రయత్నింపవలెను. అదేమనగా, ప్రభుత్వముయొక్క నిర్బంధవిధానము లేక ద్వంద్వ పద్ధతి పూర్తిగా నిష్ఫలమైనది

తుపాకి కనబడనందుకు

నల్గురు బెంగాలీల అరెస్టు

ఒక ప్రైవేటు యస్టేటుయొక్క సూపరింటెండెంటుగారి తుపాకి కనబడనందున అనుమానము గల్గి పోలీసులు నల్గురు బెంగాలీ యువకుల నరెస్టుచేసి చిట్టగాంగు స్థానిక మేజిస్ట్రేటు ఎదుట పెట్టిరి

దేశమంతటను బక్రీదు శాంతముగ జరుగుట

బొంబాయి కాన్పూరు హైదరాబాదు (దక్కను) యింకను యిండియాలో యితరములగు చోట్లలోను బక్రీదు పండుగ శాంతముగ జరిగినట్లు తెలిసినది. కలకత్తాకు దక్షిణమున సుమారు ౭ మైళ్ల దూరములోనుండు [illegible]లో మాత్రము చిన్నగలభా జరిగినది

మీరు డబ్బు మిగుల్చుకొనుటకు మార్గము

EDSU Fabrics


{ యడ్సు వస్త్రముల అంగడి శనివారము తప్ప ప్రతిరోజును తెరచి యుండును. }

అనేక జనులవలె నీవు వస్తువులను కొనునపుడు డబ్బును మిగిలించుకొన దలచితివేని, యడ్సు వస్త్రముల వలని లాభమును పోగొట్టుకొనకుము.

ఈ వస్త్రముల అంగడి పత్థర్ గట్టి వద్ద అల్లాఉద్దీన్స్ బిల్డింగులో ఉన్నది. అక్కడ, నీ ఉపయోగమునకు అనుకూలించుటకై, అనేక రకముల గుడ్డలున్నవి. క్రొత్తఛాయ గలిగి మనోహరములైన కోటుగుడ్డలును, సొగసుగా నుండు పట్టుగుడ్డలును, చీరెలకుపయోగించు నీటైన వాయిలులును, మొదలైనవిగలవు; ఇవన్నియు ఇతరములైన గుడ్డలకంటె చాలా తక్కువ ధరకు దొరకుచున్నవి.

అదెందువల్లననగా ఈ సరకంతయు నేరుగా యంత్రశాలల నుండి నీకు చేరుచున్నవి. నీవు మధ్యవర్తుల లాభమునకు యేమియు చెల్లించుటలేదు.


(క్రింద తెలిపియుండు ధరలు హాలీ సిక్కా)




కోటు గుడ్డలు

అన్నిరకముల సరకుకలదు. గట్టిదైన గుడ్డలు అనేక తరహాలుగా నున్నవి. పలువిధముల రంగులు గలవి. అవి చక్కగా సరిపోవును. హాయి గలిగించును, ఉతికినను రంగుపోదు. ఇటువంటి కోటులకే ఇతరులు సాధారణముగా ౫ ౧కి ౧౧ అణాలకు పైన అమ్ముచున్నారు. అయినప్పటికిని యీ కోటులు ౫ ౧కి ౧౦ అణాలంత తక్కువ వెలనుండి యమ్మబడుచున్నవి


క్రొత్త రకముల లో అందమైన సరకు. నీ కోటువంటిది కావలెనన్న అటువంటిది దొరకును. ౫.౧ కి ౫ అ. ౩ పై. నుండి. ఇటువంటి వెల మరియెక్కడను దొరకదు.





పరుపు గుడ్డలు

సాటిలేని రకము. గట్టిగానుండును. గాలి వంటి యున్ని బట్టను. ౫౮ వెడల్పు ౫ ౧కి ౧౧అణాలనుండి ౬౬" వెడల్పు ౫౧కి ౧౩అ. ౯ పై.నుండి౭౦" వెడల్పు గలది ౧౫అ. పైనుండి



మధ్యాహ్నపు టేగుడ్డలు అతి రమ్యమైన అల్లికపట్టె అంచులుగలవి. ఒక్కొక్కటి రూ ౧-౧-౩ నుండి మాత్రమే. వాటితో తులతూగు చేతిగుడ్డలు డజను ౧కి రూ ౨-౮-౦

ఇది యడ్సువస్త్రముల అంగడి ఉండుచోటు అల్లాఉద్దీన్స్ బిల్డింగు పత్థరుగట్టి.



EDSU Fabrics

యడు\వస్త్రములుఅల్లాఉద్దీన్సుబిల్డింగ్,పత్థరుగట్టి, హైదరాబాద్

ఆయాచోట్లదగ్గఱ స్టాకులుంచుకొనువారు

౧. మహమ్మద్ యస్మాయిల్ అండ్ సన్స్, ఇంటెరియర్ పోస్టాఫీసుకు ఎదురుగా, హైదరాబాదు

౨. యఫ్. డి ఖాన్, అండ్ కో, ఇంటీరియర్ పోస్టాఫీసుకు ప్రక్కన, హైదరాబాదు

౩. జే. యే. కరీం అండ్ కో, కొత్త వీధి, సికింద్రాబాదు.

ప్ర[illegible] నేత మిల్లుల [illegible]

జపాను గుడ్డల పోటీ ఫలము

మిల్లు యజమానుల సంఘము యొక్క ౧౯౩౭వ వని వేదికను అర్పించునప్పుడు దాని అధ్యక్షుడు సెహ్ ౯ మోడీ గారు ఆ సంవత్సరిపూరు మిల్లుల దశ యెట్లుండినది వర్ణించిరి. అద్దానిలోని ముఖ్యాంశములిట్లు సంగ్రహింపబడినవి. క్రింద నున్నవి.

ఆ సంవత్సరములో నూలు ధరలు వాటికై పెంపొటు పై జిన ఖర్చుకంటె తగ్గెను. ప్రపంచమంతయు బాధ మను [illegible] యొంగను కొంతవరకు కారణమే అయిన ను ఇండియాలో గుడ్డలు కొనువారు అనేకులుండిరి, వాటి [illegible] అంత గొప్పనంత తక్కువగ ధరలు ఏర్పడబడి [illegible] కూడ నేత పరిశ్రమ [illegible] బాగుపడుటకు జపాను గుడ్డల పోటీనుండి తగినంత సంరక్షణము లేకపోవుటయే [illegible] అంతకంతకు హెచ్చుచున్న జపాను వలని ఉప ద్రవమును గూర్చి ప్రభుత్వము పలుమారులు హెచ్చరింపబడి యుండెను. పోయిన సంవత్సరము మధ్యలో ఎక్కువ రక్షణ కై ప్రభుత్వము ప్రార్థింపబడెను. ప్రభుత్వము అనేక వార ముల ఆలస్యము చేసి పరదేశీయ వస్తువులమీద విధించు రేవు సుంకములను నూటికి [illegible] నుండి ౫౦ వరకు హెచ్చించెను అయినను ఈ యేర్పాటును అమలు పెట్టునప్పటికి ౧౦౦ యెన్ల (జపాను నాణ్యము) ల వెల రూ ౧౦౩ ల నుండి రూ [illegible] కు పడిపోయెను. ఇందువల్ల ఎక్కువ రేవు సుంక ములను చెల్లించిన తరువాత జపాను తన గుడ్డలను యిండియాలో తక్కువ ధరలకు అమ్మగలుగుచు పోటీ చేయగలిగెను. దీని ఫలముగా యిండియాలోని నేత యజమానులకు నష్ట మైన ధర లభించుచున్నది.

భారతీయుల నేతపరిశ్రమను విదేశీయుల పోటీవలన [illegible] యుకుండ కాపాడవలసినదని మిల్లు యజమానులు ప్రభు త్వమును కోరిన [illegible] అనేక [illegible] ఇండియా ప్రభుత్వము [illegible] సంతో షపడవలెను ఏర్పడి కేవలము వచ్చినదని యెంతమాత్రము చెప్పను యీ ప్రభుత్వము [illegible] యెప్పుడు యింత [illegible] అన్నిభాగముల నుండి మిల్లు యజమానులు రాజప్రతినిధిగారి సంఘమునకు రాయబారమును పంపదలచు కొనియున్నారు. త్వరలో గట్టి ప్రయత్నము లను చేసినగాని నాశము తప్పదు.

నేతపరిశ్రమను యిప్పుడు ఎదుర్కొనుచున్న ఉపద్రవ మువంటిది యిదివరకెప్పుడును సంభవింపలేదు. ప్రచారము ఇండియాలో ప్రతిచోటను మిల్లులు మూతబడుచున్నవని వార్తలు వచ్చుచున్నవి. బొంబాయినగరములోను ద్వీపములో ను, పరిస్థితి అంతకంతకు చెడినది. అచట కేవలము మూడవభాగ ముకంటె ఎక్కువ మిల్లులు వాళవభాగము మగ్గములును పని లేకుండ యున్నవి. దేశమునందే అమ్ముడుపోక యుండు గుడ్డ ల మొత్తము మిక్కిలి ఎక్కువైనది. ఇప్పటి పరిస్థితి లట్లే యుండునెడ, ధనలోపముచే బాధనొంది మిల్లులకు లెక్క లేనన్ని మూతపడుటుంచి, యీ నేతపరిశ్రమయు అధోగతి పాలగును."

నేతపరిశ్రమ బ్రతుకుటయే సందిగ్ధముగనున్న సమయములో పరిశ్రమను సరియగు పద్ధతిపై నడుపవలసినదని చెప్పుట మిల్లుయజమానులకు సాయముచేయుట కొరకు సరియైనపద్ధతి క్రొత్తయంత్రమును ఉపయోగించుట యు క్రొత్త పనులను అవలంబించుటయు ఒక ముఖ్యలక్షణము. ప్రస్తుతవిపరీతపరిస్థితులు తొలగి సాధారణపరిస్థితు లేర్పడినగాని క్రొత్త యంత్రములను స్థాపించుట సాధ్యముకాదు. ఇం తవరకు మిల్లుయజమానులు సరియగుపద్ధతికై యేమేమి సాధించిరో ఆవిషయమంతయు ఈమధ్యనే టారిఫుబోర్డువారికి తెలు పబడినది.

నూలు పరిశ్రమయొక్క అవస్థ యింతకంటె విషమము గ నున్నది. టారిఫుచట్టము యొక్క లోపమువల్ల పరదేశము లనుండి వచ్చు నూలుపై విధింపబడుచున్న సుంకములలో మా ర్పు చేయుట కష్టమైనది. మిల్లు యజమానుల సంఘమువారు యీ విషయమును గ్రహించినారు. ఇండియాయొక్క అన్నిభాగ ములనుండి ప్రతినిధులు ఎన్నిక రాయబారుల వద్ద మొకటి యిం డియా ప్రభుత్వము యొక్క అర్థికసభ్యుని వాణిజ్యసభ్యుని సమీ పించెను. స్పష్టముగ టారిఫు బోర్డువారి నియమములను నూలు పరిశ్రమకు సంబంధించిన చట్టముగా నిర్ణయించు విధానము [illegible] గుపట్లు విచారణ గావింపవలసినదని రాయబారులు ప్రభుత్వ మువారిని కోరిరి. కాని అట్లొక విచారణ జరుపుటకు, ప్రభుత్వ ము యజమానుల సంఘము పరదేశముల నూలు, యితర వస్తువు ల—వీటి పోటీలనుండి యిండియాలోని పరిశ్రమలను సంరక్ష ించుటకై యితర దేశములలో నున్నటువంటి అంటిడంపిం గు చట్టము నేర్పరచవలసినదని కోరిరి. అటువంటి చట్టము చేయవలసినదని ఫిస్కలు కమీషను వాదించి పది సంవత్సర ములైనా జరిగినది. తర్వాత రెండు సమయములలో టారిఫుబో ర్డువారు కూడ అడిగినారు. జపానువారు అన్నివిధముల వస్తు వులను ఈదేశములో అమ్ముటవలనే తమ సరుకులను నష్టమున గ్రహించి ప్రతివాణిజ్య సంఘముకూడ మిల్లుయజమానుల సం ఘమునకు తోడ్పడినది. ఇప్పటికి చట్టము చేయుటను గూర్చి యిండియా ప్రభుత్వమువారు ఆలోచించుచున్నారు.

మరియు నివేదనసంవత్సరములో రాజకీయములగు చిక్కులవలనను సాంఘిక కలహములవలనను బొంబాయిలో అంగళ్లను అనేకమాసములు మూసియుంచవలసివచ్చెను. గడిచిన కొలదిసంవత్సరములలోను బొంబాయి అనుభవించుచుండిన చిక్కులవల్ల దానివాణిజ్యవైభవము యితరస్థానములకు పోయి నది. ఇప్పుడు బొంబాయిలోని వణిజ్నాయకులు వాణిజ్యమును తిరిగి రాబట్టుటకు మార్గములను ఆలోచించవలసియున్నది.

పనివాండ్రదశను బాగుచేయువిషయమై విచారణసల్పి న రాయలుకమీషనువారు చేసిన సలహాలవల్ల పనివాండ్ర కష్టపరిహారముల చట్టమును సవరించు చిత్తుచట్టము ఒకటి నిర్మింపబడనున్నది. ఇది పెలెక్టుకమిటీ మెట్టుమూడు దాటి నది త్వరలో శాసనము కావచ్చును. ఇందువల్ల మిల్లుయజ మానులఖర్చులు ఎక్కువగును. మరియొకటి యిండియా ఫ్యాక్ టరీల చట్టమును సవరించు చిత్తుచట్టము. రాయలుకమీషనువారు యిప్పుడు వారమునకు ౬౦ గంటలపనిపద్ధతిని తీసి ౫౦ గంటలపనిపద్ధతిని చేర్చినారు. మిల్లుయజమానుల సంఘము దీనిని విచారించి అట్లు పనికాలము తగ్గించుటకు కొన్ని అభ్యం తరములు గలవని సూచించెను.

కామన్సు సభలో ఇండియా సంగతులు

బోసుగారికి స్వేచ్ఛ లేదు.

బోసుగారు జర్మనీకి బోరాదు

కామన్సు సభలో థామసు విలియమ్సుగారికి ప్రత్యుత్తర మొసంగుచు, సర్. శామ్యూయలుహోరుగారు సుభాసచంద్రబోసుగారిని గూర్చి యీరీతిగ దెలిపిరి బోసుగారిని కేవలము ఆరోగ్యము కొరకే యూరోపు దేశము వెళ్లుటకు అనుమతించితిమి. చికిత్స బొందుటకును నిపుణులగు వైద్యులను సలహాజేయుటకును అవసరమగు యూరోపులోని ముఖ్యనగరములకు బోవుటకు అవకాశముగలదు. బోసుగారి యిదివరకు చర్యలనుబట్టి వారు స్వేచ్ఛగ సంచరించుటకు అవకాశమిచ్చుట మంచిదికాదని నిశ్చయించబడెను విదేశప్రభుత్వములతో ఉత్తరప్రత్యుత్తరము లేమియు జరుగలేదు. ఇండియా ప్రభుత్వమువారు బోసుగారిని అతి మర్యాదగ మిత్రులవలె జూచిరి

బోసుగారు జర్మనీకి బోవుటకు అనుమతింపవచ్చునాయని విలియమ్సుగారడుగ హోరుగారు కూడదనిరి. బోసుగారు యిపుడు బోవుచున్న నగరములందే చికిత్స బడయగలరనిరి.

తగినంతమాత్రము భారతీయోద్యోగులు

విదేశ రాజకీయశాఖలందు తగినంతమంది భారతీయులను నియమించు పద్ధతినే ఇండియా ప్రభుత్వమువారు అనుసరించుచున్నారనియు యూరోపియను ఇండియను అభ్యర్థులు ఉభయులను ఎంచి నియమించుచుందురనియు భారతీయ అభ్యర్థులకు అన్ని అవకాశములు గలవనియు జేవి డుగ్రీసు ఫేలుగారికి ప్రత్యుత్తరముగ హోరుగారు తెలిపిరి

ఇండియా ప్రత్తి మొదల సింహళ ప్రభుత్వము అభిమానము చూపుట గూర్చి ప్రస్తుతము ఇండియా ప్రభుత్వమువారు యోచించుచున్నారని రైనడేవిసుగారికి ప్రత్యుత్తరముగ దెలిపిరి.

కనరాసమస్థన అదనపు పన్ను

కామన్సు సభయందు థామసువిలియమ్సుగారు కనరా జ్లాయందు అదనపు పోలీసులను నియమించి అధిక పన్ను విధించుచున్నారని దెలిపి అచట దారిద్ర్యపుబాధ యెక్కువగనున్నందున పన్ను తీసివేయరాదా యని ప్రశ్నించిరి భూమిశిస్తు ఎగవేయువిషయమున ఆందోళనజరుగుచు చట్ట విరుద్ధమగు చర్యలు జరుగుచున్నందున రెండు తాలూకాలలో యీ పన్ను విధింపవలసివచ్చెననియు డబ్బు వాపసుచేయు విషయమున స్థానిక ప్రభుత్వమువారి యిష్టమునకు విరుద్ధముగ తాను చేయననియు హోరుగారు చెప్పిరి

రైల్వేలకు కావలసిన సరకు ఇంగ్లాండులో కొంటేనేగాని జమాలుష్పారునందలి బొలువకుశలత నశించునని మరతు విధించెదరా యని యడుగగా యిదివరకు శిక్షణపై బాలురు వచ్చుటకు యెట్టి యిబ్బందియు లేకుండెననియు మరతుల విషయమున ఇండియా ప్రభుత్వమువారే జూచుకొందురనియు హోరుగారు దెలిపిరి.

సెలెక్టుకమిటీ - కాంగ్రెసు

సెలెక్టు కమిటీయందు కాంగ్రెసువారి ప్రాతినిధ్యము సంపాదించుటకు యేమి యేర్పాటులు చేయుచున్నారని మేజరు మిల్నరుగారు ప్రశ్నింపగా యిదివరకు గావించిన ప్రకటనలకు మించి యేమియు చెప్పజాలనని హోరుగారు ప్రత్యుత్తరమొసంగిరి.

విమానపు టపా

బ్రిటనునుండి దూరప్రాచ్య దేశములకు విమానపు టపాసర్వీసు ఏర్పాటు చేయుటను గూర్చి ఇండియా ప్రభుత్వమువారి సహాయము నొడయుటకు యత్నములు సంతృప్తికరముగ జరుగుచున్నవని బట్లరుగారు ఇండియా అండరుసెక్రటరీ కామన్సు సభలో దెలిపెను త్వరలో దీనిగూర్చి ప్రకటన వెలువడుననిరి

ఆసిడ్లు క్లోరైడు దొరికినది

బొంబాయి సి ఐ డి పోలీసులు రామచంద్ర పర[illegible] యింటిపై దాడివెడలి పరిశోధింపగా ఆసిడ్లు క్లోరైడు గల సాసీలు అనేకములు దొరకెను

కంటిబాధ చెప్పనేల్లు?

కళ్లు నీరుగ్రమ్మునట మండుట, దురదలు, చిట్లించుట, తిరుగుట, మెల్ల, మసక, తలనొప్పి, నరములులాగుట, దుంగపుచూపు అలసట, చిక్కి గొట్టుతేనము, హిస్టీరియా, మూర్ఛ, నరముల దౌర్బల్యము, అక్షరములు ప్రాకుట, మసకబారుట, చదువునప్పుడు కునికిపాట్లు, ఎక్కువకాలము చదువ నిచ్చలేకుండుట, బడికుండి పారిపోవుట, పేనుముకొనుట, చదువునందు [illegible] వేయుట, పుస్తకముల మామూలు ప్రకారముంచుకొన కుండుట (అగా దంపుగాగాని బహుదగ్గిరగా గాని లేదా [illegible] గాని పంచుకొనుట)

ఈపై లక్షణముల నశ్రద్ధ జేయుచో రోగిక నీరసస్థితియు నరముల దుర్బలత్వము, [illegible] వికారి బాధయు, వెనుకబడి యుండుటయు, రెప్ప అల్లాడుటయు, అలసటబడిన చూపును, కనురెప్ప వెంట్రుకలు పూర్తిగా రాలిపోవుటయు, కంటిచుట్టు [illegible] చారలును, నీరుగ్రమ్ముట నెట్టివి నేత్రముల చుట్టును మడతలును, మందమైన కనురెప్పలును సంప్రాప్తమగును.

ఈపై లక్షణములు నిర్వివాదమైన సందేశమును (అనగా నేత్రవైద్యుల సహాయమును బొందుము) దెలుపును. పాఠశాలకు బోవు బాలకులు ఈమ యువ [illegible] గుర్తించ [illegible] పసితనమున నందుటచే [illegible], అమెరికా దేశమునందు విద్యాచట్టము నేత్రవైద్య ప్రవీణులను, కలిసం [illegible], ఉపాధ్యాయులను, మనోనైతిక శారీరారోగ్యముల కొంతవఱకు కృశింపజేయు [illegible] లక్షణముల నివారణచేయ నియమించుచున్నది

దృష్టి సరిగా నాడక (నల్లబల్లమీదనుండు దానిని చదువజాలక) చదువునందు వెనుకబడియుండు పలువురు బాలురు [illegible] విలువపట్టుచున్నారు. కాని తోడిబాలురలో వెనుకబడియుండుటకు వారినేత్రములు సరిగా పనియొనరింపక పోవుటయే కారణము

పాఠశాలగల యుపాధ్యాయులకు, కొంతమంది బాలురు తలనొప్పిచే బాధపడుటయు, కునికిపాట్లు, నేత్రములయందలి [illegible] [illegible] [illegible] యలసట, తత్కారణమున సాయంత్రము రెండుగంటలగు సరికి వచ్చునావలింతలు, మామూలుగా గోచరించు సంగతులే ఇట్టి సందర్భములలో [illegible] మానసికముగ పనిచేయుచుండుట నేరహాపముగు యుపాయము ఏలయన నేత్రములు పైజెప్పిన సంబంధముగ [illegible] తలకు కారణమై పిదప చికిత్సకు కష్టతరమై యుండును.

[illegible] పై చెప్పిన లక్షణముల గుర్తించియు నేత్రవిషయమగు సంగతులును మాచే సుచితముగా నప్పగించబడును. అవి యుపాధ్యాయులచే నేత్రరోగము [illegible] వారిని గుర్తింపజేయుచు కంటికి శ్రమయెక్కువ లేకుండుటకై వారిని స్కూలులో నల్లబల్లకు దగ్గఱగా కూర్చుండబెట్టవలయును. బాలురకు, పెద్దలకునప్పుడు నలుపు సగరపడకుండునట్లు స్టీవెన్ జెనియల్ సెన్సెస్ సన్లయి చేయబడుచున్నవి. కావున సులోచనముల ధరించి [illegible] బాలురకు ప్రమాదవశమున పెద్దలయినను నివి సురక్షితములు.

హార్రి అండు కో

సులోచనముల వర్తకులు, నేత్రవైద్య ప్రవీణులు (ఎ.పి.)

124, జేమ్సువీధి సికింద్రాబాదు.

డి వెలెనూల కీబడు సొమ్ము

"విధిగా యివ్వవలసినంతయే"

సుభాసుగారు నిజము బైటబెట్టుట

ఇండియాలో డి వెలెనూలు ప్రభుత్వము వారివలన కొల్లకొలయినంత సొమ్మును పొందుచున్నారని కామన్సు సభలోను, పత్రికలలోను చేయబడిన సూచనలను సుభాసు చంద్ర బోసు గారు మాంచెస్టరు గార్డియనుకు వ్రాసిన యొక లేఖలో ఖండిం చుచున్నారు

వాస్తవ మది కాదని వారు సూచించుచున్నారు ఈసొమ్ము ప్రభుత్వమువారు ఏచట్టను ననుసరించి విచారణ జరుప కయే ఎవరినిగాని చెఱబెట్టుటకు అధికారము కలిగియున్నారో ఆచట్టము ప్రకారము విధిగా యివ్వవలసినంత మాత్రమే నని సుభాసుగారు తెలుపుచున్నారు

డి టెనూలలో ఎక్కువమందికి వారి కటుంబార్థమై ఏమియు యియ్యబడుటలేదు ఎవరికి గానీ దృష్టియుండి ఏదైన లక్షించినా ఆది సంవత్సరమునకు ౫౫ పౌనులకన్న ఎక్కువ లేదు

బోసుగారు తనలేఖను ముగించుచు ౧౯౨౪ లో తాను కొట్టబడినప్పుడు సంవత్సరమునకు కొంచెమెచ్చు తక్కువగా ౧౨౦౦ పౌనులను పొందుచు డినను ౧౯౨౪–౧౯౨౭ మధ్యనుగాని ౧౯౩౨–౧౯౩౩ ల మధ్యనుగాని, తాను పోలీసు వారి గాను ఒక ఫార్తింగైనను పొందియుండలే నని తెలుపుచున్నారు

'తెల్లపత్రము' త్రోసివేయుడు

భారత సంస్థాన ప్రజలకు రిపబ్లికను లీగు హితము

ఏప్రిలు ౧ వ తేది ఆదివారము నాడు బొంబాయిలో మార్వాడి విద్యాలయములో జమ్నాదాసు మెహతాగారి యధ్యక్షత్వమున భారత సంస్థానముల రిపబ్లికను లీగు" యొక్క కార్యనిర్వాహక సభ సభ జరిగెను సభ యొ క్క సభ్యులందరు హాజరైరి తెల్లపత్రము"ను నిరసించుచు భారత సంస్థాన ప్రజలను దానిని త్రోసివేయుమని హితము చెప్పు తీర్మానము ఆమోదింపబడెను సంస్థాన ప్రజల కాన్ఫరెన్సు' యొక్క కార్యనిర్వాహక సంఘము ఎటువంటి తీర్మానము చేయుచున్నదో ఇంకను తెలియవలసియున్నది కారణము నిర్ణయింపబడలేదు

రాజకీయ సంస్థానప్రజల కాన్ఫరెన్సు వారు తెల్పిన నే సంస్థాన ప్రజల కోరికలను గూర్చి తెల్లపత్రము యోచించియుండలేదు

ఇవి కేవలము శాసనసభలో గనీ మంత్రివర్గములో గానీ భారత సంస్థాన ప్రజలకు ప్రతినిధుల నేర్పాటుచేయక నిరంకుశాధికారులగు భారత సంస్థానాధిపతులనే నియమించుచున్నవి ఈ అధిపతులు సంస్థాన ప్రజలకు ప్రతినిధులుగా నుండుటకు హక్కులేదు అని ఈ సమావేశము యొక్క అభిప్రాయము

సంఘమును పౌరులకు సంస్థానాధిపతులకు కొన్ని హక్కుల నిచ్చుచున్నవట! ఆహక్కులను తెల్లపత్రపు సూచనలు ఏ మార్పులేక సంరక్షించినవి

భారత సంస్థానములలో దివాను ఫెడరల్ న్యాయాధిపతులయొక్క తీర్పులపై ఫెడరల్ సుప్రీము కోర్టునకు అప్పీలు చేయుటకు ఆసూచనలు సంస్థాన ప్రజల కిచ్చుటలేదు

సంస్థాన ప్రజలయొక్క ముఖ్యమైన హక్కులు శాసనములో నిర్వచింపబడలేదు

బ్రిటిషు యిండియాలోని ప్రజలకును భారత సంస్థానముల ప్రజలకును ఆసూచనలు సమానమైన పౌరసత్వపు హక్కులనిచ్చుటలేదు

తెల్లపత్రపు విపరీతపు సూచనలు భారత సంస్థాన ప్రజలకు చేయు అన్యాయములను స్పష్టము చేయుటకై, భారత సంస్థానముల రిపబ్లికను లీగు"ను, భారత సంస్థాన ప్రజల కాన్ఫరెన్సు"ను కలిసి బహిరంగ సభలను జరుపవలెను అను తీర్మానము కూడ ఒకటి ఆమోదింపబడెను

చిక్కిందిరా పని

పోలీసులకు కాంగ్రెసువారని భ్రమ

నిజముగా రైల్వే నౌకర్లు

ఏప్రిలు ౩ వ తేదినాడు బొంబాయి భటియా బాగు, బోరీబందరులో జి ఐ పి రైల్వే పనివాండ్ర యూనియను సభ చేయుచుండగా పోలీసులు అది కాంగ్రెసువారు ఏర్పాటు చేసిన సభయని భ్రమించి చిక్కిందిరా పనియని ఉత్సాహముతో లాఠీలు తీసుకొని వచ్చిరి ఈ వింతను చూసి జనులు గుర్రపుల గుంపులు చేరిరి అప్పుడు పోలీసుల భగ్నాశులైరి అయినను వచ్చినందుకు ఏదోఒక పని చేయవలెకదా! అందుకు యూనియనువారు తమ తీర్మానమును నెరవేర్చి కార్యములు జరుపుటకు వీలులేదు అని కర్జంటు ఆజ్ఞాపించెను

ఆ సభయొక్క అధ్యక్షుడు పనిలేనివారి సంఖ్య హెచ్చుచున్నదనియు యజమానులు పనుల ఖర్చును తగ్గింప జూచుటవలన పనివాండ్రకేగాక యావద్దేశమునకు ను యజమానులకును కూడ ఉపద్రవము కలుగునని చెప్పిరి

చిక్కక చిక్కక చిక్కిన దోపుడు గాడు

ద్వారకుడను వాడు అసాధ్యుడగు దోపుడు దొంగ అతనిని ఏప్రిలు ౩ వ తేదినాడు చేతులు కాళ్లు గట్టిగా సంకెళ్లతో బంధించి పోలీసులు బయల్పారు మొదటితరగతి మేజిస్ట్రేటు వద్దకు విచారణకై తెచ్చిరి అతనిపై ఇండియన్ శిక్షాస్మృతి యొక్క 458,511,332 వ సెక్షనుల క్రిందను నేరములు మోపబడినవి ఒక బందిపోటు, ఒక హత్యను చేసినవాడని బీజపూరు పోలీసులు అతనిని కోరుచున్నారు

ఇతని అరెస్టు చిత్రమైనది ఒక నాటిరాత్రి అతడు సగిం మధ్యమున ఒకయింటికి కన్నము వేయుచుండగా ప్రక్కయింటి ఆయన ఒకరు హెచ్చరించి అతనిని పట్టుకొనపోయెనట అంతటితో ఆయన చేతిప్రేళ్లు అతని కత్తికి బలియయ్యెను

మఱునటి దినము పోలీసులు అతని యింటిని వెదకి కన్నములు వేయుసాధనములను అతడు దోచుకొని యుండిన సొత్తునుకూడ వశము చేసికొనిరి జబల్పూరులోను చుట్టుప్రక్కలను నడచు బస్సుల డ్రైవర్లను ద్వారకుని కనిపెట్టి చెప్పవలసినదని కోరిరి ఇట్లుండగా ఒక డ్రైవరు జబల్పూరుకు దగ్గర మైళ్ల దూరములో నున్నదు బార్శియనువల్లె వద్ద ద్వారకుని చూచెను ఆదోపుడుగాడు తనకుటుంబముతోకూడ ఒకమామిడిచెట్టు క్రిందయుండెను పోలీసులు ఎంతో కష్టముమీద అతనిని పట్టిరి. [illegible] అతని క్రింద దోసి పరుగెత్తపోయెను. [illegible] అతనిని పట్టుకొనిరి,

ఇప్పుడు అతని భార్యయును కుమారుడును కూడ అతనితోటి పోలీసుల వశమున నున్నారు. కేసువిచారణ జరుగుచున్నది.

REG No N 45

RegNo.M.2185

STAMP

Printed and published by G. Rama krishna Reddy at the Golkonda power Press, Hyderabad Editor K. Balakrishna Reddy